# ప్రతిపక్షం

www.prathipaksham.in

శుక్రవారం 31.10.2025 | Published from: Hyderabad | సంపుటి: 18 సంచిక: 220 పేజీలు:10+4 వెల రూ. 5/-

@prathipaksham | prathipaksham tv telugu

వన్డే వరల్డ్ కప్ ఫైనల్ చేరిన వుమెనిండియా
10

# తుఫాను ప్రాంతాలలో పదిలం

వర్షంతో చాలా చోట్ల ధాన్యం తడిసిపోయిందని, ఐకేపీ కేంద్రాలలో ధాన్యం కొట్టుకుపోవటం రైతులు నష్టపోవటం ఆందోళన కలిగించిందని సీఎం అన్నారు. కళ్లాలలో, ఐకేపీ కేంద్రాలలో ఉన్నధాన్యాన్ని వెంటనే దగ్గరలోని గోదాములు, మిల్లులకు తరలించేందుకు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. మిల్లులు, గోదాములు అందుబాటులో లేని చోట దగ్గరలో ఉన్న ఫంక్షన్ హాళ్లలో నిల్వ చేయాలని ఆదేశించారు. ఐకేపీ కేంద్రాలలో ధాన్యం కొనుగోళ్లపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని సూచించారు. ప్రతి కొనుగోలు కేంద్రానికో ఇన్చార్జి అధికారిని నియమించాలని, ఇప్పుడున్నవారు నిర్లక్ష్యంగా ఉంటే వెంటనే వారిని మార్చాలని సీఎం సూచించారు.

## తక్షణ సహాయక చర్యలు చేపట్టండి.. ప్రాణనష్టం జరగకుండా చూసుకోవాలి

- ముంపు ప్రాంతవాసులను తరలించండి
- పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయండి
- ఏ ఉపద్రవం వచ్చినా రైతుకు ఆవేదన తప్పదు
- అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి
- ఎల్లవేళలా ప్రజలకు, రైతులకు అండగా నిలవాలి
- కొనుగోలు కేంద్రాలలో ధాన్యం తడవకుండా చూడాలి
- 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం
- పౌర సరఫరాల శాఖ తగిన చర్యలు చేపట్టాలి
- ధాన్యం కొనుగోళ్లు నిరంతరం పర్యవేక్షించాలి
- నేడు వరంగల్ తదితర ప్రాంతాలలో ఏరియల్ సర్వే
- కలెక్టర్లు, ఉన్నతాధికారులకు సీఎం రేవంత్ ఆదేశాలు

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

**హైదరాబాద్, అక్టోబర్ 30 :** మొంథా తుఫాన్ ప్రభావంతో వర్షాలు కురుస్తున్న జిల్లాలలో యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలెక్టర్లు, ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎక్కడా కూడా ప్రాణనష్టం జరగకుండా చూడాలని, పశువులకు ఆపద రాకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వరద ముప్పు ఉన్న ప్రాంతాలు, ముంపు గ్రామాలు, కాలనీలలో ఉంటున్న వారిని వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, అవసరమైన చోట పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి తగిన సహాయం అందించాలని ఆదేశించారు. తుఫాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి పాల్గొన్నారు. ప్రభావిత ప్రాంతాలలో ప్రధానంగా వరి, పత్తి

..:: మిగతా 2లో

# అన్ని సర్వేలు 'హస్తం' వైపే

## నవీన్ యాదవ్ గెలుపు లాంఛనమే

- పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పేదలకు కష్టమే
- కనీసం ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు
- 20 నెలల మా పాలనలో 1 కోటి 15 లక్షల కార్డులు
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ప్రజలకు సన్న బియ్యం
- రాష్ట్రవ్యాప్తంగా 3 కోట్ల 15 లక్షల మందికి లబ్ధి
- ఉప ఎన్నిక ప్రచారంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటయ్యాయి: కుట్రలను ఛేదించాలి
- బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

**హైదరాబాద్, అక్టోబర్ 30 :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో అంతిమ విజయం కాంగ్రెస్ పార్టీదేనని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. అన్నీ సర్వేలు హస్తం వైపే చూపుతున్నాయని అన్నారు. నవీన్ యాదవ్ గెలుపు నల్లేరు మీద నడకేనని పేర్కొన్నారు. గురువారం ఉదయం ఆయన యూసుఫ్ గూడ డివిజన్ కృష్ణానగర్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, కాంగ్రెస్ పార్టీ నేత అజారుద్దీన్, క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేనా రెడ్డి, ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్య నాయక్, ఏఐసీసీ కార్యదర్శి సంపత్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత ముదిరాజ్, బొల్లు కిషన్ వారి వెంట ఉన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని నిరుపేదలు నిర్లక్ష్యానికి

..:: మిగతా 2లో

### ట్రంపును ఎదిరించే ధైర్యం ప్రధానికి లేదు

భారత్–-పాక్ వ్యవహారంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పదే పదే చేస్తున్న వ్యాఖ్యలను ఖండించే ధైర్యం ప్రధాని నరేంద్ర మోడీకి లేదని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మరోసారి విరుచుకుపడ్డారు.

9

### సుప్రీంతదుపరి సీజేగా జస్టిస్ సూర్యకాంత్

సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ నియమితులయ్యారు. జస్టిస్ సూర్యకాంత్ నియామకానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గురువారం ఆమోదం తెలిపారు.

9

### తగ్గినట్టే తగ్గి పరుగులు పెడుతున్న వెండి

వెండి ధరలు తగ్గాయి. ప్రపంచ వాణిజ్య ఉద్రిక్తతలు తగ్గాయి, సురక్షిత స్వర్గధామాలకు డిమాండ్ గణనీయంగా తగ్గింది. అయినప్పటికీ వచ్చే యేడాది వెండి పెట్టుబడిదారులకు 50 శాతం వరకు రాబడిని అందించగలదని నిపుణులు విశ్వసిస్తున్నారు.

9

### రాజస్థాన్ లో 'ఆపరేషన్ షట్టర్' కలకలం

రాజస్థాన్ లోని ఝులావర్ పోలీసులు కేంద్ర ప్రభుత్వ సామాజిక పథకాలకు సంబంధించి దేశంలోనే అతిపెద్ద సైబర్ మోసాన్ని బయటపెట్టారు.

9

# కేబినెట్ మంత్రిగా అజారుద్దీన్

- నేడు రాజ్ భవన్ లో ప్రమాణ స్వీకారం
- ప్రమాణం చేయించనున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ
- దర్బార్ హాలులో అన్ని ఏర్పాట్లు పూర్తి
- హాజరు కానున్న సీఎం రేవంత్, మంత్రులు, నేతలు
- కేబినెట్ లో ఇంకా రెండు స్థానాలు ఖాళీగానే

ప్రతిపక్షం స్టేట్ బ్యూరో

**హైదరాబాద్, అక్టోబర్ 30 :** తెలంగాణ మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం ఖరారైంది. శుక్రవారం మధ్యాహ్నం 12:15 గంటలకు కొత్త మంత్రి అజారుద్దీన్ ప్రమాణస్వీకారం చేయనున్నారు. రాజ్ భవన్ లో కేబినెట్ మంత్రిగా అజారుద్దీన్ చేత గవర్నర్ ప్రమాణ స్వీకారం చేయిస్తారు. ఈ క్రమంలో ప్రభుత్వం ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లను ముమ్మరం చేసింది. ప్రమాణ స్వీకారోత్సవం జరిగే రాజ్ భవన్ దర్బార్ హాల్ ను ప్రోటోకాల్ అధికారులు పరిశీలించారు. సీటింగ్ తదితర ఏర్పాట్లను పరిశీలించారు. కాగా, 22 నెలల క్రితం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు 11 మంది మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. ఆ తరువాత

..:: మిగతా 2లో

# నిండుకుండల్లా ప్రాజెక్టులు

- జలసిరి సంతరించుకున్న జలాశయాలు
- నిజాంసాగర్, శ్రీరాంసాగర్ కు భారీ వరద
- సింగూరు, ఎల్లంపల్లికి పోటెత్తుతున్న వరద
- గడ్డెన్నవాగు ప్రాజెక్టుకు కొనసాగుతున్న ప్రవాహం
- గేట్లను ఎత్తి నీటిని వదులుతున్న అధికారులు

**ప్రతిపక్షం స్టేట్ బ్యూరో, హైదరాబాద్, అక్టోబర్ 30 :** తెలంగాణాలోని అన్ని ప్రాజెక్టులకు వరద ప్రవాహం పోటెత్తుతోంది. నిజాంసాగర్ ప్రాజెక్టుకు భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. దీంతో మూడు గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదులుతున్నారు. ప్రాజెక్టు ఇన్ ఫ్లో 20 వేల క్యూసెక్కులుగా ఉండగా, ఔట్ ఫ్లో కూడా 20 వేల

..:: మిగతా 2లో

# గాజాపై మళ్లీ ఇజ్రాయిల్ దాడులు

- 104 మంది పాలస్తీనీయుల మృతి
- మరో 250 మందికి తీవ్ర గాయాలు
- హమాస్ 'కాల్పుల విరమణ'ను ఉల్లంఘిస్తోందన్న ఇజ్రాయిల్
- ఇజ్రాయెల్ ఆరోపణలను ఖండించిన హమాస్

**గాజా (పాలస్తీనా), అక్టోబర్ 30 :** ఇజ్రాయిల్ పదే పదే కాల్పుల విరమణ ఒప్పందానికి తూట్లు పొడుస్తోంది. ఈ క్రమంలో గాజా సిటీపై మరోసారి బాంబులతో దాడి చేసింది. కాల్పుల విరమణ ఒప్పందం తర్వాత నెలకొన్న ప్రశాంతత దీంతో చెదిరిపోయింది. ఇందుకు కారణం హమాస్ ఉగ్రవాదులేనని ఇజ్రాయిల్ భద్రతా దళాలు ఆరోపిస్తున్నాయి. ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహు ఆదేశాలతో ఈ దాడులు జరిగాయని సమాచారం. తాము కాల్పుల విరమణ ఒప్పందానికి కట్టుబడి

..:: మిగతా 2లో

# నేడు సీఎం ఏరియల్ సర్వే

- ఉమ్మడి కరీంనగర్, వరంగల్ జిల్లాలలో
- సీఎం వెంట మంత్రులు పొన్నం, పొంగులేటి
- ప్రజలను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధం
- అవసరమైన చోట హైడ్రా సేవలు తీసుకోవాలి
- అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం

ప్రతిపక్షం బ్యూరో, కరీంనగర్

**అక్టోబర్ 30:** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి, సైదాపూర్ మండలాలు, వరంగల్, హుస్నాబాద్, సిద్దిపేట జిల్లాల ప్రాంతాలలో శుక్రవారం ఏరియల్ సర్వే నిర్వహించనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి. వెల్లడించారు. ప్రజలను ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఇందుకు అవసరమైన అన్ని ప్రణాళికలను సిద్ధం చేశామని చెప్పారు. ఉమ్మడి కరీంనగర్, సిద్దిపేట, వరంగల్ జిల్లాలలో మొంథా తుఫాను ప్రభావం ఎక్కువగా ఉన్న నేపథ్యంలో అవసరమైన చోట హైడ్రా సేవలను వినియోగించుకోవాలని

..:: మిగతా 2లో